# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, సెప్టెంబర్ 17, 2023 పేజీలు :




వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని

## రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**





**వరంగల్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 35 వ డివిజన్ సందర్శనలో భాగంగా కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, అన్ని శాఖల అధికారులతో కలిసి గణేష్ నగర్ కాలనీలో ముందుగా వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం ఎదురుగానున్న డాన్ బాస్కో లోని పిల్లలకు పండ్లు పంచిపెట్టారు గణేష్ కాలనీ, పుప్పాల గుట్ట గల్లి గల్లి లో తిరిగిన ఎమ్మెల్యే నరేందర్ కు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవుతూ కాలనీలో ఉన్న సమస్యల పట్ల వారిని అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యేకు వారి సమస్యలను అయినటువంటి సిసి రోడ్ డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ, ఇతర వాటి గురించి ఎమ్మెల్యే నరేందర్ కు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని ఇప్పటికే నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వాన నియోజకవర్గం నేడు 35 వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, అధికారులతో కలిసి డివిజన్లోని గణేష్ నగర్ కాలనీ పుప్పాలగుట్ట, డివిజన్లోని అన్ని -మిగతా 2లో

## పేద ప్రజలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**-పేదల ఆరోగ్య భద్రతకు భరోసా : ఎమ్మెల్యే చల్లా**



**పరకాల, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూర్ మండలంలో పెంచికలపేట గ్రామానికి చెందిన సువర్ణ, పెద్దాపురం గ్రామానికి చెందిన లింగభాయి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సిఎం సహాయనిధి ద్వారా చికిత్స కోసం రూ.4,50,000 విలువ చేసే ఎల్ఓసి ని మంజూరు చేయించి హైదరాబాద్ లోని తన నివాసంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిధి పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పేదలు మంచి వైద్య సేవలు పొందుతున్నా రని అన్నారు. పేద వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని అన్నారు .పేదలకు వైద్య ఖర్చుల కోసం సహాయం అందించడంతో పాటు వారి ఆరోగ్యానికి అన్ని విధాలా ఆదుకుంటూ పూర్తి భరోసానిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ దవాఖానాలు కార్పొరేట్ హాస్పత్రుల స్థాయిలో పేద ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు.

### పసి ప్రాణానికి సైతం తెలుసు...

## తాను సంరక్షణ కలిగిన హస్తాలలో ఉన్నానని...



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** ఆ పసిప్రాణానికి తెలుసు తాను ఒక భవిష్యత్తు తరాల బాగుకోసం శ్రమించే ఓ మహామనిషి గుండెలపై ఒదిగానని... అందుకే అంత స్వేచ్ఛగా బెరుకు లేకుండా మన నరేంద్రుని చేతిలో ఒదిగింది ఆ చిన్నారి... ఈ దృశ్యం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రజల కంట పడింది దీనితో ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు చిన్నారి కి మంచి భవిష్యత్తు ఉంటుందని, మరో మారు ఎమ్మెల్యే గా మీరే ఉండాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## టికెట్ ఎటువస్తే ఆటే జై కొట్టుతారా..?

- రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన రాజయ్యను మరిచారా.?
- రాజయ్య వెన్నటూ ఉన్నవారే ఇప్పుడు కడియం రాగానే వారే ముందు వరుసలోనా ?
- ఇన్నాళ్లు కడియంతో ఉన్న వారి పరిస్థితి ఏంటి ?
- మళ్లీ కార్యకర్తలకు వర్గ పోరు తప్పదా ?
- ఎమ్మెల్యే పదివి కాలం ఇంకా ఉంది అంతవరకు నేనే ఎమ్మెల్యే
- మండలంలో వాడివేడిగా రాజకీయాలు



**లింగాలఘణపురం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** రాజకీయాలు రోజు రోజుకు తారుమార్ అవుతున్నాయి. రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన నాయకులను కూడా పక్కన పేట్టి వారి రాజకీయ భవిష్యత్తు కోసం పక్కదారి పడుతున్నారనే గుసగుసలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే టికెట్ అధిష్టానం కేటాయించడంతో ఎమ్మెల్యే రాజయ్యకు ముఖ్య అనుచరులుగా ఉన్న ప్రజా ప్రతినిధులు నాయకులు నిన్న, మొన్నటి వరకు జై రాజన్న ఆయనే మా గురువు, నాయకుడు అని భారీ మెజార్టీ తో గెలిపిస్తామంటూ ప్రసంగాలు చేసిన నాయకులు నేడు ఎమ్మెల్యే వెంబడి కనిపించడం లేదు ఎమ్మెల్యే రాజయ్య పదవి కాలం ఇంక కొన్ని నేలల పాటు కొనసాగుతున్నప్పటికీ ఆయన అనుచరులుగా ఉన్న నాయకులంతా కనుమరుగు అవ్వడంతో కొందమంది బిఆర్ఎస్ నాయకుల తీరుపై వివిధ పార్టీ నాయకులు. ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్నాయి. రాజకీయంగా అన్ని అందిపుచ్చుకున్న నాయకులు కూడా ఇలా చేయటం ఏమిటీ అని చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే రాజయ్య పదవి లో కొనసాగేంతవరకైనా ఆయన వెంట ఉండకుండా వెళ్లిపోవడంపై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కొంతమంది నాయకులు స్వార్థం కొరకు పదవులు ఆశించితే మరి కొంతమంది రాజకీయ కోసం కడియం శ్రీహరి పక్కన చేరి గ్రూపు రాజకీయాలకు తెరాలేపు తారేమో అని అనుకుంటున్నారు.

**కడియం శ్రీహరి వద్ద కూడా వారే ముందు వరుసలోనా .....?**

ఎమ్మెల్యే రాజయ్య కు నమ్మిన బంటులుగా తిరిగిన కొంతమంది చోట, బడా నాయకులు కడియం శ్రీహరి వద్ద చేరి మండలంలో మా హవా నే కొనసాగించాలనే లక్ష్యంతో అడుగులు వేయాలనుకుంటున్నారా అని చర్చించుకుంటున్నారు. గతంలో మండలంలో బిఆర్ఎస్ లో రెండు వర్గాలే ఉండేవి ఇప్పుడు కొంతమంది నాయకుల వల్ల మూడు గ్రూపులుగా ఏర్పడే పరిస్థితి ఉందని కార్యకర్తలలో జోరుగా చర్చ సాగుతుంది. కొంతమంది నాయకులు ఆధిపత్య పోరు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల పరిస్థితి ఏంటి అని కూడా చర్చ జోరుగా సాగుతుంది.

**ఇన్నాళ్లు కడియంతో ఉన్నవారి పరిస్థితి ఏమిటి.....?**

గత పదివేలుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో కలిసి పనిచేస్తున్న మండల నాయకుల పరిస్థితి ఏమిటి అని కూడా చర్చ సాగుతుంది. ఇటీవల కడియం శ్రీహరి చుట్టూ చేరిన నాయకులు చేస్తున్న హడావిడి చూస్తూ ఉంటే మండల ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఇన్నాళ్లు కడియం శ్రీహరితో కష్టపడి పని చేసిన నాయకులను పక్కన పెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ పదవులు పొందాలన్న స్వార్థంతోనే -మిగతా 2లో

## తాడి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కాజీపేట, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** గీత కార్మికుడి జీవనోపాధి అయిన తాడి చెట్లను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలం హౌజ్ గుజుగుర్ పల్లి గ్రామంలో 15 తాడిచెట్లను పెట్రోల్ స్ప్రే తో ధ్వంసం చేసిన ఆ గ్రామస్తుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల శ్రీనివాస్ పై ఎక్సైజ్ సీఐ తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కల్లు గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గీతా కార్మికులకు తగిన న్యాయం చేయాలని, ఇకముందు మరెవరు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

### తాళాలు వేసి ఉన్న ఇండ్లకు కన్నం వేస్తున్న

## ఆడ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు




**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం తాళాలు వేసి ఉన్న ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు ఆడ దొంగలను హసన్ పర్తి పోలీసులు శనివారం అరెస్టు చేసినట్లు ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట కు చెందిన పొగడ్త సమ్మక్క, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటకు చెందిన లోకిని నిర్మల, హుజురాబాద్ మండల్ రంగాపురం కు చెందిన అంగిడి రాధా వీరు ముగ్గురు మండల కేంద్రంలోని కోరే కుమారస్వామి ఇంటి వద్ద ఎవరు లేని సమయమున ఇంటి తాళములు పగలగొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. అదే సమయంలో ఇంటి యజమానురాలు రావడంతో సమ్మక్క అనే నేరస్తు రాలిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇది గమనించిన మిగతా ఇద్దరు అక్కడి నుండి పరారయ్యారని శనివారం మండల కేంద్రంలో ఎస్సై ఎండి వలి సిబ్బందితో కలిసి వెహికల్ చెకింగ్ చేస్తున్న , సందర్భంలో వారిని చూసి పారిపోతున్న ఇద్దరిని గమనించి పట్టుకున్నారని తెలిపారు. తదుపరి విచారణలో వీరిద్దరు కూడా నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిర్మలపై గతంలో రెండు దొంగతనాల కేసులు ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఇద్దరు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా నైపుణ్య ప్రదర్శించిన ఎస్సై ఎండి వలి, హెడ్ కానిస్టేబుల్ సుజాత, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి లను ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి అభినందించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే సందర్భంలో సంబంధిత పోలీస్ స్టేషన్ లో తప్పకుండా సమాచారం ఇవ్వాలని అన్నారు. పోలీసుల పెట్రోలింగ్లో భాగంగా అటువంటి ఇళ్లపై నిగా ఉంటుందని తెలిపారు.

# మీ గెలుపులో బాగస్వాములం అవుతాం

### క్రిస్టియన్ సొసైటీ పాస్టర్లు



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ కి చెందిన పాస్టర్లు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారి గెలుపు కోసం చర్చిల్లో ప్రార్థన చేస్తామని వారి గెలుపులో బాగస్వామ్యం అవుతామని తెలుపుతూ వారికి మద్దతుగా కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు

# టికెట్ ఎటువస్తే ఆటే జై కొట్టుతారా..?

**మొదటి పేజీ తరువాయి.....** ముందుకు సాగుతున్నారు అన్న అంశం చర్చ ప్రజల్లో జరుగుతుంది. కొంతమంది నాయకులు అయితే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పదవులను ఇస్తారని హామీ ఇచ్చారని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. ఇన్నాళ్లు కడియం శ్రీహరి తో కలిసి పని చేసిన నాయకులకు అవకాశాలు దక్కుతాయా లేక అవసరాల కోసం వచ్చిన వారి ఆశయాలు నేరవేరుతాయా అని ముందు ముందు రోజులో చూడాల్సిందే.

**మళ్లీ కార్యకర్తలకు ఆధిపత్య పోరు తప్పదా...?**

గత కొన్ని ఏళ్లుగా మండలంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వర్గాల పోరుతో సతమతమైన కార్యకర్తలు సానుభూతిపరులకు మండల నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో గ్రూపులుగా ఏర్పడే పరిస్థితి వస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వం చెప్పిన అభ్యర్థి వద్ద పనిచేసే నాయకుల్లో తారతమ్యాలు ఎందుకు అంటున్నారు. ఎవరైనా పార్టీ కోసం పని చేయాల్సిందేనని అందుకే అందరూ ఒక తాటిపైకి రావాల్సిందేనని కొంతమంది వారి అభిప్రాయాన్ని వెలిబుచుతున్నారు. ఈ ఆధిపత్య పోరు పెరగకముందే ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జోక్యం చేసుకొని మండల నాయకులను సమన్వయం చేయాలని కోరుతున్నారు. ఇలాగే గ్రూప్ రాజకీయాల కొనసాగితే కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీల వైపు ముగ్గ చూపుతారనే అభిప్రాయాన్ని కొంతమంది కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే పదవి కాలం ఇంకా ఉంది.. ఎమ్మెల్యే రాజయ్య**

ఎమ్మెల్యే పదివి కాలం ఇంకా కొన్ని నెలలు ఉందని అప్పటి వరకు నేనే ఎమ్మెల్యే అని ఎమ్మెల్యే రాజయ్య ఓ ప్రకటనలో తెలిపినా కార్యక్రమాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవటం గమనార్హం.

### వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని

# రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా





**మొదటి పేజీ తరువాయి....** ప్రాంతాలను తిరిగి ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఏ అవసరాలు ఉన్నాయి వారికి ఏ మేర సహాయం చేస్తే వారు అభివృద్ధి చెందుతారు వారి కాలనీ అభివృద్ధికి ఏ విదంగా తోడ్పాటు కావాలి అనేది ప్రజల నుండి వారి స్పందన స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలైన పెన్షన్, గృహలక్ష్మి డబల్ బెడ్ రూమ్, బిసి బందు, దళిత బందు, ఇతర పథకాలలో ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ఎవరికి ఏ అవసరాలు ఉన్నాయనేది స్వయంగా



తానే అడిగి తెలుసుకుని అధికారులకు తెలిపి నోట్ చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కడైతే ప్రజలకు మంచినీటి సమస్య డ్రైనేజీ రోడ్లు ఎలక్ట్రిసిటీ వాటన్నిటి తక్షణ పరిష్కారం చేయడం కోసం అధికారులతో కలిసి నేడు పర్యటిస్తున్నామని వాటి అన్నిటినీ నోట్ చేసుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలపడం జరుగుతుందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ తో పాటు డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీ పెద్దలు, ముఖ్యులు, ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## కరుణశ్రీ ఈవెంట్స్ జానపద ప్రథమ మహోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



**పర్వతగిరి, సెప్టెంబర్ 16, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణశ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రథమ మహోత్సవాలు 2023 కు ముఖ్య అతిదిగా విచ్చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కరుణ శ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్), పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, పర్వతగిరి ఎంపిటిసి మాడుగుల రాజు తో కలిసి శనివారము ఆహ్వాన పత్రిక అందించారు. పర్వతగిరి లో మంత్రి నివాసం లో శనివారము ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి కబ్జాకు గురికాకుండా చూడండి సారూ



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** తాతల ముత్తాతతల కాలం నుండి సాగు చేయనుకుంటున్న మా భూమిని కొందరు కబ్జా చేయడానికి చూస్తున్నారని గంగపురం రైతులు ఆవేదన చెందుతున్నారు. శనివారం ఆ గ్రామ రైతులు విలేకరులకు తెలిపిన వివరాలు బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్ గ్రామ శివారు సర్వే నెంబర్లు 201,202,203 ఇతర నెంబర్లలో ఉన్న భూమిని కొంతమంది కబ్జాదారులు కన్ను వేసి కబ్జా చేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇదే నెంబర్లు, ఇతర నెంబర్ల లలో మేము తాత ముత్తాతల నుంచి దాదాపుగా 150 సంవత్సరాల నుండి కబ్జాలో పట్టాలలో వున్న మాకు ఇదే భూమి జీవనాధారంగా బతుకుతున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో పేరు కనిపించడం లేదనే సాకుతో కొంతమంది, లంచగొండి అధికారులతో చేతులు కలిపి ఈ భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని. ఇదే విషయమై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ కు, స్థానిక ఎమ్మార్వో కు ఖితపూర్వకంగా, నోటి మాటల ద్వారా గోడును వెళ్లబోసుకున్నామన్నారు. మొన్న గురువారం రోజున మరలా ఒకసారి జిల్లా కలెక్టర్ కు ఈ విషయాన్ని తెలిపామన్నారు. మా జీవనాధారమైన ఈ భూమి జోలికి ఎవరైనా వస్తే ఎంతటి పోరాటికైనా సిద్ధమని హెచ్చరించారు, తక్షణమే అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని గంగపురం గ్రామానికి చెందిన రైతులు బందారం ఆనందం, బందారం సుదర్శన్, బందారం మల్లయ్యా, బందారం గంగయ్య, బందారం భారతమ్మ, బందారం అంజమ్మ, బందారం ఎల్లమ్మ, బందారం శివకుమార్, బందారం భాస్కర్, బందారపు యాదగిరి, బందారం దేవయ్య, బందారం రాజు, బందారం రవి, బందారం ఏసేపు,తాళ్లపల్లి లాజర్, ఇతర రైతులు తెలిపారు.

### ఆర్టీఐ ద్వారా సమాచారం కోరితే

# 45 రోజులు గడిచినా సమాచారం అందజేయని డీఈఓ

**-లకావత్ చిరంజీవి తీవ్ర విమర్శ**



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్:** ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వం, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ స్థాయిలో ఎక్కడ లేని విధంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని అక్షర ప్లానెట్ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు లేకుండానే ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన తండాలలో మాయ మాటలతో ప్రచారం చేసి విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మించి, ఒప్పించి విద్యార్థులను అడ్మిషన్ తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని అక్షర ప్లానెట్ పాఠశాల సీజ్ చేయాలని జూన్ 26 న జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని, పిర్యాదు మేరకు మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ పాఠశాలను సీజ్ చేశారని, పాఠశాల అనుమతి కోసం పాఠశాలలో ఫైర్ లేకుండానే ఫైర్ ఉన్నట్టు పాఠశాల యాజమాన్యం సర్టిఫికెట్ తీసుకోని డీఈఓ కి సర్టిఫికెట్ సమర్పించగానే జిల్లా విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి, సర్టిఫికెట్ లను నామమాత్రంగ చూసీచూడనట్లు పాఠశాలకు జూలై 10వ తేది నాడు పాఠశాల ఓపెన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారని ఆయన అన్నారు. కానీ పాఠశాల సీజ్ చేసిన వారం, పది రోజుల్లోనే అనుమతి ఇచ్చి పాఠశాల పున ప్రారంభం కావడం విచిత్రంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపోను పూర్తి స్థాయిలో ఆటస్థలం లేదని, గ్రామ పంచాయతీ అనుమతి సరిగ్గా ఉందో లేదో అని, ఫైర్ అసలుకే లేదని, విద్యార్థులకు సరిపోను బాత్ రూం లేవని తెలిపారు. పాఠశాలలో ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ లేకపోతే ఎలా అని, పాఠశాలకు పర్మిషన్ ఎలా ఇచ్చారని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. 31.07.2023 నాడు సమాచారం చట్టం ప్రకారం ఆర్టీఐ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ కి స్టేషన్ ఘనపూర్ అక్షర ప్లానెట్ పాఠశాల అనుమతి కోసం యాజమాన్యం సమర్పించిన సర్టిఫికేట్ లు కావాలని కోరితే ఇప్పటి వరకు ఇవ్వలేదని దీనిపై విద్యాశాఖ అధికారులు కాలయాపన చేస్తూ ఉత్తరాల మీద ఉత్తరాలు రాస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ నిర్లక్ష్యంతో ఇప్పటికే 45 రోజులు సమయం గడిచినా పాఠశాల అనుమతి కోసం సమర్పించిన సర్టిఫికేట్ లు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అక్షర ప్లానెట్ పాఠశాల యాజమాన్యం సమర్పించిన సర్టిఫికెట్ లను సమాచారం చట్టం ప్రకారం ఆర్టీఐ ద్వారా అందజేయాలని కోరారు. సమయం 45 రోజులు గడిచినప్పటికీ అక్షర ప్లానెట్ పాఠశాల యాజమాన్యం సమర్పించిన సర్టిఫికెట్లు ఆర్టీఐ ద్వారా ఇవ్వకపోతే ఆర్జేడి కి కలిసి సమాచారం కోరుతామని తెలిపారు. లేని పక్షంలో అక్షర ప్లానెట్ పాఠశాల యాజమాన్యం ముసుగులో ఉంటూ, యాజమాన్యం తొత్తుగా మారిన జిల్లా మండల విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆర్జేడి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి

**- బీజేపీ పార్టీ మీద ఒత్తిడి పెట్టేవిధంగా ఎంఆర్పిఎస్ ఉద్యమానికి మద్దతు ఇస్తాం**
**- మాదిగలను మోసం చేయడమే బీజేపీ నైజం**
**- భరత్ రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ తూర్పు ఇంచార్జి రాజనాల శ్రీహరి**
**- వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 4వ రోజు దీక్ష**



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా తూర్పు కేంద్రం కాశిబుగ్గ అంబెద్కర్ సెంటర్ లో శనివారం రీలే నిరాహార దీక్ష నాలుగోవ రోజు చెరుకున్నది ఈ కార్యక్రమం ఎంఎస్పీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. భారత్ రాష్ట్ర సమితి వరంగల్ తూర్పు ఇంచార్జి రాజనాల శ్రీహరి ఈ దీక్షను సందర్శించి ప్రారంభించి పూలమాలలు వేసి మాట్లాడుతూ బీజేపీ అధికారం వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని మాదిగలను మోసం చేసారు బీజేపీ పార్లమెంట్ బిల్లు పెడితే బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు ఉంటదని ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ విజయ బేరి సభ హైదరాబాద్ లో నిర్వహించ బోతున్నది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రధానమంత్రి కి లేఖ రాయాలి ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ ఏజెండాగా పెట్టె విధంగా కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెట్టాలని డిమాండ్ చేసారు ఎస్సి వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతదని పెద్దలు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు పోరాటం చేస్తున్నాడు తుది దశకు చేరింది ధర్మం ఎప్పటికైనా గెలుస్తది అని అన్నారు. ఈ దీక్షకు అడ్వకేట్ కొక్కొండ రమేష్ సంఘీభావం తెలిపినారు. ఈ దీక్షలో కలకొట్ల గిరి మాదిగ, ఎంఎస్పీ తూర్పు నేత గంగారపు మల్లన్న మాదిగ, ఎంఎస్పీ వరంగల్ మండలం కన్వీనర్ గాలి సుదర్శన్ మాదిగ, విహెచ్పిఎస్ వరంగల్ మండలం కన్వీనర్ కన్నూరు శేఖర్ మాదిగ, ఇమ్మనీయల్ సామాజిక కవి, కవ్వంపెల్లి రవి మాదిగ, కొల్లూరి కిరణ్ మాదిగ, పోలేపాక రాజు మాదిగ, ఆకునూరి రమేష్, పెంబర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ఘన్పూర్ బీఎస్పీ ఇంచార్జిగా ఆకారపు దేవన్న

**-బాధ్యతలు అప్పజెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆకారపు దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆకారపు దేవయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టానని రానున్న ఎన్నికలలో తప్పకుండా బిఎస్పీ పార్టీని గెలిపించేందుకు నా వంతు కృషి చేస్తానని అవకాశమిస్తే ఇక్కడి నుండి పోటీ చేస్తానని వారన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాదయాత్ర చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారని ఆదరణ ఎంతో ఉన్నదని అదే కాకుండా ఆయన ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువే కాకుండా దళితుల ఆశాజ్యోతిగా ఈరోజు రాష్ట్రంలోని ఒక చరిత్ర సృష్టించబోతున్నాడని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబడతారని వారందరికీ మద్దతు తెలుపవలసిన బాధ్యత మనపై ఉందని ఈసారి అసెంబ్లీలో మన వంతు గళం విప్పాల్సిందిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న కళా నిజము కానున్న దాని వారన్నారు.

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చెన్నారెడ్డి, ఎంపీపీ విజేందర్లు రిమాండ్‌కు తరలింపు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** జల్లి గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ ఫిర్యాదు మేరకు నకిలీ పత్రాలను తయారుచేసి ఎస్టీ కార్పొరేషన్ లోన్ కు సంబంధించి గ్రామ పంచాయతీ ద్వారా నలుగురికి తీర్మానం కాపీ పంపగా చెన్నారెడ్డి ఎంపీపీ విజేందర్ లు అదనంగా మరో 12 మంది పేర్లతో నకిలీ పత్రాలను సృష్టించారన్న కేసులో, నకిలీ గ్రామపంచాయతీ ముద్రలు తయారు చేసి అదేవిధంగా గ్రామ ఇన్చార్జి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీ చేసినందుకు గాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు నెక్కొండ సిఐ హతిరాం ప్రకటన ద్వారా తెలిపారు

## సర్పంచి మల్లారెడ్డి ఆర్థిక సహాయం



**బచ్చన్నపేట, సెప్టెంబర్16, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దేవరకొండ కిష్టయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మృతుడి కుటుంబానికి శనివారం బచ్చన్నపేట గ్రామ సర్పంచి వడ్డేపల్లి మల్లారెడ్డి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి చేదోడుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వేణుగోపాల్ వార్డు సభ్యులు కక్కెర్ల మమత, హరీష్, రజక సంఘం నాయకులు చెన్నయ్య, సిద్ధులు, వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్




**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ వివిధ సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి పూర్తిగా డివిజన్లో విలీన గ్రామాలతో నిండి ఉన్నాయని, విలీన గ్రామాల అభివృద్ధికి అత్యధిక నిధులు వెచ్చించి గ్రామాల లో పట్టణ వాతావరణం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నమని తెలిపారు. నల్లగట్టు గుట్ట నుండి సుభాష్ బొమ్మ వరకు, వెంకటేశ్వర స్వామి గుడి నుండి పాత మార్కెట్ వరకు కోటి పది లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

# నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వాడాలి

### -ఆర్బిట్ పాఠశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని హసన్‌పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాల గురించి విద్యార్థులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పెట్టి పూజించడం అనవై






యితిగా నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న వినాయక ఉత్సవాలలో రంగుల, రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలు ప్రతిష్టిస్తే పర్యావరణాన్ని, భూమిని నీటిని కలుషితం చేస్తున్నాయని తెలిపారు. దీనివల్ల భావితరాల వారికి హాని కలుగుతుందని వివరించారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని తెలిపారు. ప్రజలలో ఈ విధమైన మార్పులు తీసుకురావడం కోసం 12 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, కళ్యాణి, సారంగపాణి, వహీదాబేగం, అన్వేష్, ముజీబ్ ఖాన్, సింధు, వాసుదేవ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేష్, రామ్ కుమార్, శశి కుమార్, సురేష్, హరీష్ కుమార్, రూప దేవి, శ్రీకాంత్, శ్వేత, శ్రీనివాస్, రాకేష్, మహేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### 18 న ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**జనగామ, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు నిర్వహించ తలపెట్టిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద వినాయక చవితిని పురస్కరించుకొని ఈ నెల 18 ఉదయం ఏడు గంటలకు ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం కలదని ఉచిత అన్న ప్రసాద వితరణ సేవా సమితి ఆవోపా




జనగామ జిల్లా సేవా సమితి, గ్రేటర్ వనిత క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ లక్ష్మీ గణపతి అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవా సమితి ఆవోపా జనగామ జిల్లా, వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో నిర్వహించబడునని మట్టి వినాయకులను పుజిద్దాం పర్యావరణాన్ని కాపడుధమని నిర్వాహకులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాశెట్టి రవీందర్ మినుకూరి రవీందర్ రెడ్డి శర్విరాల ఉపేందర్ చల్లోజు ఆంజనేయులు తెలిపారు. పర్యావరణాన్ని పరీక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని అన్నారు. జల కాలుష్యం కాకుండా మట్టి వినాయ కులను పూజించి ఎలాంటి అనంతరాలు చోటు చేసుకోకుండా నిమజ్జన కార్యక్ర మాలు ముగించుకోవాలని అన్నారు.

# రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు రుణపడి ఉందాం

### -సోనియమ్మ సభకు భారీగా తరలి రావాలని పిలుపు
### -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్

**జనగామ, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ నేడు నిర్వహించ తలపెట్టిన తుక్కుగూడ బహిరంగ సభకు మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ ప్రజలు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ మాజీద్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు కాటకం విలయతాండవం ఆడుతున్న తరుణంలో నా ప్రాంతం అంటూ ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డీ ని ఒప్పించి నీటి ప్రాజెక్టులను తెచ్చి జనగామ ప్రాంతాన్ని జలసిరిలతో




కలకలలాడించిన ఘనత పొన్నాల లక్ష్మయ్య కే దక్కుతుందని అన్నారు. తెలంగాణను ఇచ్చిన సోనియమ్మకు రుణపడి నేడు తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

**-చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు అన్న సూపర్వైజర్ మంజుల**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** తిమ్మరాయన్ పాడ్ సెక్టార్ పరిధిలోని పాపయ్యపేట ధర్మ తండా, అమృతండా, బోజెరువు పుల్లయ్య బోడు, రాములు తండా జిపి ల పరిధిలో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది. అనంతరం మంజుల మాట్లాడుతూ తల్లి పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే, బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు తెలియజేయడం సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపు ఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట ఎంపీటీసీ మొగిలి రమాదేవి, తల్లులు, పిల్లలు అంగన్వాడి టీచర్ ఇందిరా, స్వర్ణలత, పుష్పలత, కవిత, సుజాత, రమా సుగుణ, అమ్మాజీ, దేవి, మేరీ రాజ్యం పాల్గొన్నారు.

# 13 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ మళ్లీ విడుదల చేయాలి

**-టిఆర్టి పరీక్షకు నాలుగు నెలలు గడువు ఇవ్వాలి**
**-హైదరాబాదులో బిఎడ్, డిఎడ్ విద్యార్థుల భారీ ధర్నా**
**-బీఈడీ, డీఈడీ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్ రెడ్డి**



**జనగామ, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా 13 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి 5 వేల 89 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బిఎడ్, డిఎడ్ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలని తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా ఏలుతూ ఉపాధ్యాయ వృత్తిని చిన్న చూపు చూస్తూ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పాల్సి వస్తుందని అన్నారు. ఉద్యమ సమయ కాలంలో ఇప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మన కు వచ్చే పోస్టులు మనమే వేసుకోవచ్చని నమ్మ బలిగించి గద్దెనెక్కిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీఈడీ డీఈడీ విద్యార్థులతో ఆటలాడు కుంటుందని అన్నారు. సర్దుబాటు ప్రక్రియ అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిగిలే 13 వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. బీఈడీ డీఈ డీ సంఘం అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల జీవనోపాధి దెబ్బతిస్తున్న ఎక్సైజ్ సిఐ

**పరకాల, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** ఆత్మకూరు మండలం హౌజ్బూరు పల్లి గ్రామంలో 15 తాడిచెట్లను పెట్రోల్ చల్లి ధ్వంసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల శ్రీనివాస్ ను తక్షణమే అరెస్టు చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. పరకాల ఎక్సైజ్ ఆఫీస్ ముందు గౌడ కులస్తులు, బీసీ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జాక్ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ లు మాట్లాడుతూ ఉపాధి కోల్పోయినటువంటి కల్లుగీత కార్మికులను ఆదుకునే దిశలో పరకాల ఎక్సైజ్ సీఐ సమస్యపై స్పందించి తక్షణమే శ్రీనివాస్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పరకాల సీఐ కేసును పక్కదోవ పట్టిస్తూ గీత కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 చెట్ల ధ్వంసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుని పక్షాన ఎక్సైజ్ సిఐ వత్తాసు పలుకుతున్నడని దీనిపై సరైన సమాధానం ఇవ్వకుంటే భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు. గీత కార్మికులకు న్యాయం జరగకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా గౌడ సంఘాల జాక్ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్, కో కన్వీనర్ కాసాగాని అశోక్ గౌడ్, రంజిత్ గౌడ్, రాజు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గండు రాము గౌడ్, గ్రామ గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.




## ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసిన సిపి



**వరంగల్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** కారుణ్య నియామాల్లో భాగంగా మరణించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ సభ్యుడికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ శనివారం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేసారు. వరంగల్ పోలీస్ పరిపాలన విభాగంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కె తిరుపతి అనారోగ్యంతో కారణంతో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ శిక్షణా కేంద్రంలో మరణించిన ఉద్యోగి కుమారుడు దేవేందర్ ను నాల్గవ తరగతి ఉద్యోగిగా నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులను అందజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం ఏఓ రామకృష్ణ స్వామి, సెక్షన్ పర్యవేక్షణాధికారులు యుగేందర్, చంద్రకళ పాల్గొన్నారు.

## పేకాట రాయల అరెస్ట్



**పరకాల, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని ధర్మారం గ్రామ శివారులో కొందరు ప్రభుత్వం నిషేధించిన మూడుముక్కల పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ శివకృష్ణ ఎస్ఐ తమ సిబ్బందితో రైడ్ చేసి పేకాట ఆరుచున్న గండి శ్రీధర్, పిట్టల కృష్ణ, గంద్రకోట రాజు, రాజేంద్రప్రసాద్, బోయిని రాజేందర్ ఎండి గౌస్ పాషా, బోయిని గణేష్, అంబి నాగరాజు, బోయిని సురేందర్, పల్లెబోయిన నరేష్, ఆలేటి రాజు లను పట్టుకొని వారి వద్ద నుండి రూపాయలు 43100/-, ఎనిమిది ఫోన్లో నాలుగు బైక్ లను స్వాధీన పరచుకోనైనది, అట్టి నిందితులను అదుపులోకి తీసుకోనైనది. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్ఐ ఎస్ శివ కృష్ణ, సిబ్బంది డి దేవేందర్, డి నాగరాజు పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## సుజాత పాఠశాల విద్యార్థులచే మట్టి విగ్రహాన్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో శనివారం మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ కాపాడుదాం అనే నినాదాలతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సుజాత విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పర్యావరణ రహిత కార్యక్రమాలు సమాజం నేడు సమాజం ఏర్పడుతున్న ప్రకృతి వైపరీత్యాల ప్రకృతిని మోసం చేయడానికి మూల కారణమని పేర్కొన్నారు. దానిని పరిరక్షించుకోవడానికి విద్యార్థి దశ నుండే ప్రకృతి పై అవగాహన కలిగించడం గొప్ప విషయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ,పాఠశాల ప్రిన్సిపల్ ఆకుతోట శాంతారాం కర్ణ, టిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని ప్రజా సమస్యలపై గలమెత్తాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**



**కాజీపేట, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటలో పాల్గొని 4500 మంది తమ ప్రాణాలను త్యాగం చేసిన, దున్నేవానికి భూమి కావాలని తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచింది,నైజాం నిరంకుశపాలనను అంతమొందించేందుకు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మఖ్దుం మొయి నుద్దీన్ లాంటి వారు 3వేల గ్రామాలను విముక్తి చేసింది,సిపిఐ చేసిన వీరోచిత పోరాటమని ఈ ప్రాంత ప్రజలకు తెలుసని,ఈ చరిత్ర ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని,పాలక వర్గాలు చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో శనివారం జరిపిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదవానికి ఇళ్లస్థలం నిలువ నీడ,కూడు విద్యా, వైద్యం,ఉపాధి అవకాశాలు దొరకగా దారిద్రంలో కోట్లాదిమంది జీవిస్తున్నారని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను,హిందూ ముస్లింల మధ్య కొట్లాటగా చిత్రకరిస్తూ అబద్ధాలు,కుట్రతో విమోచన దినం అయిందని చెప్పడం బిజెపి పార్టీకి విమోచన దినానికి ఏమన్నా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. కర్ణాటకలో మహారాష్ట్రలో నైజాం ఏలిన ప్రాంతాలను విలీన దినోత్సవంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం తరపున జరుపుకుంటున్నారు కానీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున విలీన దినోత్సవం ఎందుకు జరుపుటంలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ట్యాంక్ బండ్ పైన తెలంగాణ రైతాంగ సాయుధ పోవటంలో పాల్గొన్న నాయకత్వాన్ని విగ్రహాలు పెట్టి గౌరవించాలని కర్రెబిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,కొట్ట వెంకటేష్,శంకర్ నాయక్, దీన, బొట్ట బిక్షపతి,సుమన్,రాజమణి,స్వామి పాల్గొన్నారు.

## ఎంఎన్‌సి కంపెనీ యాక్సెంచర్‌లో

# 60 మంది కిట్స్ డబ్ల్యూ విద్యార్థుల ఎంపిక

**-సంవత్సరానికి 4.50 లక్షల ప్యాకేజీ**

**-ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కిట్స్ డబ్ల్యూ యాజమాన్యం ...**



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ సిల్వర్ జూబ్లీ (రజతోత్సవ) సెమినార్ హాల్ లో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణ జరిగింది. యాక్సెంచర్ ఫార్చ్యూన్ గ్లోబల్ 500 కంపెనీ, కంపెనీ వారు 3 దశలలో ఇంటర్వ్యూ లు 4 రోజుల పాటు కిట్స్ వరంగల్ క్యాంపస్ లో నిర్వహించారు అని మాజీ ఎంపి., కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు వెల్లడించారు. రాబోయే రోజుల్లో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణకు సాంకేతిక ప్రపంచ దిగ్గజ ఎంఎన్‌సి కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశారని కోశాధికారి పి నారాయణ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు సగర్వంగా సూచన చేశారు. విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జన లో సృజనాత్మక ధోరణి లో నిమగ్నము కావాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి కోరారు.

ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ, ఎంపి., కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, చైర్మన్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ వారు మాట్లాడుతూ బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 60 మంది విద్యార్థినీ విద్యార్థులు బహుళజాతి కంపెనీ అయిన హైదరాబాద్‌లోని యాక్సెంచర్ లో సంవత్సరానికి 4.50 లక్షల ప్యాకేజీ శ్రేణితో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ వారు వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, ఇంటర్వ్యూ రౌండ్ లను విజయవంతంగా 3 దశలలో నిర్వహించారు. ప్రస్తుత బిటెక్ చివరి సంవత్సరం 2023-2024 బ్యాచ్ కి చెందిన సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సిఎస్ఎం, సిఎస్ఈ, సిఎస్ఎన్, సిఎస్ఓ, ఐటి, ఈసిఈ, ఈసిఐ, ఈఈఈ వంటి 10 బ్రాంచ్ ల 60 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక అయ్యారు అని సగర్వంగా తెలిపారు.

కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లను నిర్వహించడానికి అనేక కంపెనీలు పైప్‌లైన్‌లో ఉన్నాయి. ప్రస్తుత బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి, అధిక సిటిసి తో ప్లేస్‌మెంట్‌లను పొందడానికి స్థిరమైన అభ్యాసం, వారి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యంఅని తెలిపారు. విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జన లో సృజనాత్మక ధోరణి లో నిమగ్నము కావాలని ఆకాంక్షించారు.

కిట్స్ డబ్ల్యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాక్సెంచర్ కంపెనీ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ కోసం, ఫార్చ్యూన్ గ్లోబల్ 500 కంపెనీ అని అన్నారు. ఇది వ్యూహం, కన్సల్టింగ్, డిజిటల్, టెక్నాలజీ, కార్యకలాపాలలో విస్తృత శ్రేణి సేవలు, పరిష్కారాలను అందిస్తుంది. సంస్థ తమ పనితీరును మెరుగుపరచుకోవడానికి, వారి కీలక వాటాదారులకు స్థిరమైన విలువను సృష్టించడానికి సంస్థలకు సహాయం చేస్తుంది. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సి- ఐ స్క్వేర్ అర్ఈ) కార్యకలాపాలపై దృష్టి సారించే పాఠ్యాంశాల ఆధారంగా బోధన అందించడం, ఇది నిరంతరం తాజా సాంకేతిక సాధనాలతో సమలేఖనం చేయబడిందని కూడా ఆయన హైలైట్ చేశారు.కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, మాజీ రాజ్యసభ, ఎంపి, కిట్స్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ప్రొఫెసర్ వై పురందర్, టిపిఓ డాక్టర్ టి చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి ప్రభాకరా చారి, ఆప్టిట్యూడ్ ట్రైనర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్లు జి ధనుష్, డి శరత్, పి సింధూర, పి అరుణ కుమారి వివిధ విభాగాల హెడ్ లు, డీన్ లు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపికైన 60 విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు

## శంభునిగుడి చైర్మన్‌గా సిరబోయిన వాసుదేవ్

**-జీఓ కాపీని అందించిన ఎమ్మెల్యే నరేందర్**



**ఖిలా వరంగల్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ శంభునిగుడి చైర్మన్ గా సిరబోయిన వాసుదేవ్ ను నియమిస్తూ ప్రభుత్వ అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆ జీఓ కాపీని వాసుదేవ్ కి అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, ముదిరాజు పెద్దలు, డివిజన్ ముఖ్య నాయకులు ఉన్నారు

## శ్రీ మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ నాగేంద్ర నగర్ లో 17-09-2023 ఆదివారం రోజున జరగనున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం సందర్భంగా శంభునిపేట శ్రీ విశ్వకర్మ యజ్ఞ కమిటీ సంఘం, 39 వ డివిజన్ కు చెందిన విశ్వకర్మ లు శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి యజ్ఞానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీ గెలుపులో బాగస్వాములం అవుతాం

**-క్రిస్టియన్ సొసైటీ పాస్టర్లు**



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ కి చెందిన పాస్టర్లు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారి గెలుపు కోసం చర్చిల్లో ప్రార్థన చేస్తామని వారి గెలుపులో బాగస్వామ్యం అవుతామని తెలుపుతూ వారికి మద్దతుగా కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు

### రాబోవు 25 సంవత్సరాల పాటు

# తూర్పున గులాబీ జెండా ఎగరడం ఖాయం





## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 35 వ డివిజన్ లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, అన్ని శాఖల అధికారులతో కలిసి డివిజన్ లోని గణేష్ నగర్ కాలనీలో, పుప్పాల గుట్ట, బ్యాంక్ కాలనీ, ఏసీ రెడ్డి నగర్, హనుమాన్ విధి గల్లి గల్లి లో తిరిగి ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవుతూ కాలనీలో ఉన్న సమస్యల పట్ల వారిని అడిగి తెలుసుకున్నారు. క్షుణ్ణంగా ప్రతి కాలనిలో తిరిగిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన ఉండాలనే సంకల్పంతో వారి సమస్యలు వింటూ పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతూ వారి సాధకబాధకాల్లో పలుపంచుకొవాలనే సంకల్పంతో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన మంత్రి కేటీఆర్ మార్గంలో నడుస్తు నియోజకవర్గాన్ని 4100 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఇప్పటికే నియోజకవర్గంలో ఏడు గురుకుల పాఠశాలలు, నూతన బస్ స్టేషన్ కు శంకుస్థాపన, కలెక్టరేట్ జిల్లా కేంద్రం, రోడ్లు అన్ని బ్రహ్మాండంగా మార్చామని కేవలం కాలనీలలోని అంతర్గత సిసి రోడ్ల పనులు కొంత మేర ఉన్నాయని వాటన్నింటిని నేడు పూర్తి చేయబోతున్నామన్నారు. ఇంటర్నల్‌గా కాలనిలలో ఉన్న పౌర అవసరాలకు కరెంట్, వాటర్ సప్లై, రోడ్లు డ్రైనేజ్, మిస్సైన పెన్షన్స్ ఇలా ప్రజా అవసరాలకు ఏమున్నా వాటిని తనతో పాటుగా అధికారులతో నోట్ చేయించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఈ మూడు నెలల్లో సుమారు 350 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఈ డివిజన్ ను కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.

పుప్పాలగుట్ట మహిళాల కోరిక మేరకు మహిళా భవనం నిర్మించి ఇవ్వడం జరుగిందని వారి కనీస అవసరాలైన కుర్చీలు ఇతరత్రా వాటిని నేడు మా దృష్టికి తీసుకొని రావడం జరిగిందని వాటన్నింటిని అతిత్వరలో సమకూర్చుతమని ఎమ్మెల్యే తెలిపారు. ఇదే ప్రాంతంలో బస్ స్టాప్ కావాలని కోరారు. విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ఇబ్బందికరంగా ఉందని, డ్రైనేజ్ సమస్యలు తెలపడం జరిగింది ఇలా అన్ని సమస్యలను నోట్ చేసుకొని యుద్ధ ప్రాతిపదికన పూర్తి దిశగా సాగుతామన్నారు.

ప్రజల వద్దకు వెళ్లి ఎవరికి ఏ అవసరం ఉంది అనేది తెలుసుకొని 29 విభాగాల అధికారులతో కలిసి వారి సమస్య పరిష్కారం కొరకు పాటుపడతామన్నారు. ప్రజలు మాకు పని చేయండి అని అడగడం కాదు మేమే ప్రజల వద్దకు వెళ్లి వారికి ఏం కావాలని అడుగుతున్నామని ప్రభుత్వ పథకాలైనా గృహలక్ష్మి, దళితబంధు, బిసి బంధు, డబల్ బెడ్ రూమ్, మైనారిటి బంధు ఇలా ప్రతి పథకం నిరుపేదలైన ప్రజలు నేరుగా కలిసి వారి స్థితిగతులను చూసి వారికి లబ్ధి చేకూరుస్తమన్నారు.

నీడలేని ముసలివ్వలు అనాథలైన అభాగ్యులు ఎంతో మంది నన్ను వచ్చి కలిసి వారి ఇబ్బందులు తెలుపుతున్నారు. ఇలాంటి వాళ్లకు సహాయం చేయడంలో ఉన్న తృప్తి ఇంకేం ఉండదని ఇలా ప్రజలతో మమేకం అవ్వడం ద్వారా తనకు సంతోషాన్ని కలిగిస్తుందని ప్రభుత్వం అందించే ప్రతి పథకం కింది స్థాయి వరకు వెళ్లడానికి ఇదొక మార్గంగా తాను భావిస్తున్నానని ఏమ్మెల్యే తెలిపారు. ఎన్నికలు అయిపోయి ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు అందర్నీ కలుపుకుపోతు ప్రజా సమస్యలను తీర్చడమే మా ప్రభుత్వం మా అజెండా అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కి వరంగల్ తూర్పు నియోజకవర్గంపై ప్రత్యేకత ఉందని మంత్రి కేటీఆర్ ని ఎప్పుడు కలిసినా మీ నియోజకవర్గానికి ఏం కావాలి అని అడుగుతారని మేము తెలిపిన ప్రతి అంశాన్ని వారు లేదనకుండ నియోజకవర్గానికి కేటాయిస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేడైనా రేపైనా రాబోయే 25 సంవత్సరాలు పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే గంటాపథంగా తెలిపారు. ఇక్కడున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని కాంగ్రెస్ పాలకులు అంద ఎగరాలలో ఉన్న ఆజాంజాహీ మిల్లు అమ్ముకున్నారని అక్కడ పని చేసిన కార్మికులను రోడ్డున పడేసారని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో తూర్పు నియోజకవర్గం మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశారని అందులో ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పడం జరిగిందని అందులో మన బిడ్డలకు ఉద్యోగ అవకాశం దొరుకుతుందని ఎమ్మెల్యే తెలిపారు. 55 సంవత్సరాలు పాలించిన ఈ నాయకులు ఏం వెలగబెట్టారని నేడు వచ్చి వాళ్ళు ఏం చేయడానికి ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని పూర్తి చేస్తున్నామని చేసిన పనులకు వంకలు పెట్టడం తప్ప వారి ఇంకేం చేయలేరని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి నాయకులు ఎప్పుడు మతం కులం పేరు చెప్పి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తారని నేడు నా వెంట తిరుగుతున్న ప్రజల్లో అన్ని వర్గాల వాళ్ళు ఉన్నారని మేమంతా కలిసి బతుకుతున్నామని ఈ బిజెపి నాయకులే ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రజలకు ఏం చేయాలనేది తెలుసని వారు చాలా అడ్వాన్సుడ్ గా ప్రజల గురించి ఆలోచిస్తారని, తనకు మేయర్ గా రెండుసార్లు పట్టణ అధ్యక్షుడిగా ఎమ్మెల్యేగా మరో మారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని పేదల మధ్య ఒక పేద బిడ్డకు మాత్రమే ఇక్కడ స్థితిగతులు తెలుస్తాయని ఆయన గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించడం జరిగిందని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు వారికి జీవిత కాలం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ తిరిగిన బిడ్డగా ఇక్కడ స్థితిగతులు తెలిసిన బిడ్డల ఈ ప్రాంతంపై ఒక అవగాహన తనకు ఉందని ఏక్కడో వర్ధన్నపేట, గీసుకొండ నుండి వచ్చిన వారికి ఈ ప్రాంతంపై ఏం అవగాహన ఉంటుందని ఎన్నడూ కనిపించని ఆ మోకాలు నేడు ఎన్నికలు అనగానే ఎందుకు వస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇంట్లో వాళ్ళు కోరుకుంటే ఆశపడితే ఎమ్మెల్యే అవ్వాలనుకోవడం ఏంటని ప్రజల కోసం ప్రజల ఎదుగుదల వారి అభివృద్ధి ప్రాంత అభివృద్ధి కోసం నాయకుడవ్వాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా మా అధికారులు, కార్పొరేటర్లు మా ప్రజాప్రతినిధులు తన వెంట నడుస్తున్నారని ప్రజల ప్రతి సమస్యను వారు నోట్ చేసుకుంటున్నారని ఎలాంటి అలసట లేకుండా ప్రజల కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాకుండా సాయంత్రం ఒక వేదిక ఏర్పాటు చేసుకొని డివిజన్లోని ప్రజలంతా వారి వినతులను అందించే విధంగా కార్యక్రమం చేపట్టి స్వయంగా తానే ఆ వినతులన్నింటిని స్వీకరిస్తున్నని ఎమ్మెల్యే తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ చరిత్రలో ఏ ఎమ్మెల్యే చేయని కార్యక్రమం తాను చేపట్టానని ప్రజల సమస్యలను విని వారి సమస్యలకు పరిష్కారం చూపుతే అంతకంటే సంతోషం మరొకటి ఉండదని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ తోపాటు డివిజన్ అధ్యక్షుడు కానుగంటి స్వామి, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కాలనీ పెద్దలు, ఆర్పీ లు సబ్బండ వర్గాలు ఎమ్మెల్యే వెంట నడిచారు.



## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ 35 వ డివిజన్ ఏసి రెడ్డి కాలనీకి చెందిన కుచన దేవేందర్, గుండు సునీల్ కుమార్ ఇటీవలే మరణించగా శనివారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసాలకు వెళ్లి చిత్రపటాల వద్ద నివాళులర్పించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు కానుగంటి స్వామి, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్ ముఖ్య నాయకులు ఉన్నారు.



## వరంగల్ రైల్వే స్టేషన్‌లో భద్రకాళి అమ్మవారి విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించాలి

### -ఎమ్మెల్యే నరేందర్‌కు వినతి పత్రం అందజేత



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ రైల్వే స్టేషన్లో భద్రకాళి అమ్మవారి విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించాలని మట్టెవాడకు చెందిన నెల్లూరు ప్రవీణ్ సింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భద్రకాళి అమ్మవారి విగ్రహం లేదా చిత్రపటం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వారికి తెలిపారు.